విద్యుత్ ఉండని ప్రాంతాలు

మెహిదీపట్నం : విద్యుత్‌లైన్లలో మరమ్మతుల కారణంగా ఆసిఫ్‌నగర్ సబ్‌డివిజన్ పరిధిలోని 11 కేవీ గోల్కొండ ఓవర్ హెడ్ ఫీడర్, 11 కేవీ హీరాఖాన ఫీడర్,11 కేవీ ఆదిత్యనగర్ ఓవర్‌హెడ్ ఫీడర్, 11 కేవీ మోతిమహల్ ఫీడర్ ప్రాంతాల్లో గురువారంసరఫరా నిలిపివేస్తున్నట్లు మెహిదీపట్నం సీబీడీ ఏడీ తెలిపారు.

ఉదయం 10 నుంచి
మధ్యాహ్నం 1 గంటల వరకు..

బంజారాదర్వాజ, అట్టారసిడి, గోల్కొండ పోలీస్ స్టేషన్ అండ్ క్వార్టర్స్, బాలాహిస్సార్, రిసాలబజార్, రేషంబాగ్, కటోరాహౌస్, గెలాక్సీ థియేటర్, ఆడమ్స్ కాలనీ, రాహుల్ కాలనీ, మోహల్లాగంజ్, గోల్కొండ దవాఖాన

మధ్యాహ్నం 2 నుంచి
సాయంత్రం 5 గంటల వరకు..

మోతిమహల్ , సాదత్‌నగర్, హీరాఖాన ప్రాంతాలు

ఉదయం 10 నుంచి
మధ్యాహ్నం 3 గంటల వరకు..

ఎస్ఏ కాలనీ, ఫ్లైడ్ అండ్ సాండ్స్ కాలనీ, నదీం కాలనీ, ఝాన్సీ నగర్, సమతా కాలనీ, జమాలి కుంట, అరుణ కాలనీ, నదీం కాలనీ, కులీకుతుబ్‌షా నగర్, గ్రామర్ కాలనీ, సనాహోటల్ ప్రాంతాలు

ఉస్మానియాను మరోచోట నిర్మించండి

31న బంద్‌కు పిలుపునిచ్చిన గోషామహల్ పరిరక్షణ సమితి

ఉస్మానియా దవాఖానను గోషామహల్ గ్రౌండ్‌లో నిర్మించ వద్దని నిరసన తెలుపుతున్న గోషామహల్ పరిరక్షణ సమితి ప్రతినిధులు, స్థానికులు

అబిడ్స్, జనవరి 29 : ధర్మాసుపత్రిగా పేర్గాంచిన ఉస్మానియా దవాఖానను గోషామహల్ పోలీస్ గ్రౌండ్‌లో నిర్మించాలని నిర్ణయించిన ప్రభుత్వం 31న శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లను చేపడుతుండగా దానిని ప్రతిఘటించేందుకు స్థానికులు సమాయత్తమవుతున్నారు. నిర్ణయాన్ని ఉపసంహరించుకుని మరోచోట నిర్మించాలని, జనావాసాల్లో నిర్మించడం వల్ల ట్రాఫిక్ సమస్యలతో సతమతమవుతున్న తమకు మరింత సమస్య ఏర్పడుతుందని, తమ ప్రాంతంలో ఉన్న పోలీస్ గ్రౌండ్ వలన వాతావరణ కాలుష్య నివారణ, భూగర్భ జలాల పెంపు వంటి ఉపయోగాలు ఉన్నాయని, గ్రౌండ్‌లో దవాఖానను నిర్మిస్తే స్థానికంగా ఉండలేని పరిస్థితి ఏర్పడుతుందని ఆందోళన చేపడుతూ వస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నప్పటి నుంచి స్థానికులు గోషామహల్ పరిరక్షణ సమితి పేరిట నిరసన చేపట్టి, ఇంటింటా సంతకాలు సేకరించారు ప్రభుత్వం అవేమీ పట్టించుకోకుండా 31న నిర్మాణ పనులు శంకుస్థాపన చేసేందుకు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించడంతో అధికారులు ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. ఆ రోజు శంకుస్థాపనను అడ్డుకునేందుకు గాను గోషామహల్ పరిసర ప్రాంతాల్లో బంద్‌ను పాటిస్తామని గోషామహల్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు వినోద్ యాదవ్ ప్రకటించారు. బీఆర్ఎస్ తరపున గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్ గోషామహల్ స్టేడియంలో ఉస్మానియా దవాఖానను నిర్మించవద్దని న్యాయస్థానాన్ని ఆశ్రయించగా కేసు కొనసాగుతోందని ఆనంద్‌కుమార్ గౌడ్ తెలిపారు.

నిరసన తెలిపిన స్థానికులు..

గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా దవాఖానను నిర్మించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకుని శంకుస్థాపన పనులను వాయిదా వేసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం గోషామహల్, బాలయ్య బాడ ప్రాంతంలో సర్వే చేసేందుకు వచ్చిన జీహెచ్ఎంసీ అధికారులను గోషామహల్ పరిరక్షణ సమితి, స్థానికులు అడ్డుకుని నిరసన తెలిపారు. గోషామహల్ పరిరక్షణ సమితి అధ్యక్షుడు వినోద్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు సురేశ్ ముదిరాజ్, దత్తు, తెలుగుదేశం సీనియర్ నాయకులు దినేశ్, స్థానికులు అధికారులను అడ్డుకున్నారు.

బంద్ చేసి అడ్డుకుంటాం..

గోషామహల్ పోలీస్ స్టేడియంలో ఉస్మానియా దవాఖాన నిర్మాణ పనులకు 31న శంకుస్థాపన చేయాలని నిర్ణయించినందున ఆ రోజు గోషామహల్ బంద్‌కు పరిరక్షణ సమితి పిలుపునిచ్చింది. బంద్ ద్వారా ప్రభుత్వానికి నిరసన తెలుపుతామని సమితి నాయకులు, వివిధ బస్తీలకు చెందిన స్థానికులు పేర్కొంటున్నారు. పలు అసోసియేషన్‌లు కూడా తమ బంద్‌కు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నాయని వారు వివరించారు.

కులగణనతోనే సమస్యలు పరిష్కారం

మాట్లాడుతున్న జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి

కాచిగూడ, జనవరి 29 : దేశ వ్యాప్తంగా కులగణన నిర్వహించినప్పుడే బీసీల సమస్యలు పరిష్కారమవుతాయని, బీసీల ఆకాంక్షలను నెరవేర్చడంలో కేంద్రం విఫలం అయిందని జాతీయ బీసీదళ్ అధ్యక్షుడు దుండ్ర కుమారస్వామి అన్నారు. బుధవారం కాచిగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీసీల హక్కులను కేంద్ర ప్రభుత్వం అణిచివేస్తుందని, ప్రధాని మోదీ బీసీలపై వ్యతిరేక వైఖరి అవలంభిస్తున్నాడని, కేంద్రంపై బీసీల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం కులగణన చేయడం శుభచూచికమని, కులగణనపై బీజేపీ మంత్రులు, ఎంపీలు దేశవ్యాప్తంగా చేయాలని ప్రధానిపై ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు.

నేటి నుంచి పీపుల్స్ ప్లాజాలో హార్టికల్చర్ మేళా

బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, జైద్‌అహ్మద్

కాచిగూడ : అగ్రికల్చర్, హార్టికల్చర్ ఉత్పత్తులతో 17వ 'గ్రాండ్ నర్సరీ మేళా' పేరుతో ఆలిండియా హార్టికల్చర్ మేళా నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జి ఖలీద్ అహ్మద్ తెలిపారు. బుధవారం కాచిగూడలో ఆయన వివరాలు వెల్లడించారు. గురువారం నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో టెర్రస్ గార్డెనింగ్, వర్టికల్ గార్డెనింగ్, హైడ్రోఫోనిక్ సిస్టమ్ లాంటి నూతన పద్ధతులతో మేళా నిర్వహిస్తామన్నారు. ఉదయం 9 నుంచి రాత్రి 9 గంటల వరకు ప్రదర్శన ఉంటుందని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, హార్టికల్చర్ డైరెక్టర్ యాస్మీన్ బాషా మేళాను ప్రారంభిస్తారని తెలిపారు.

అప్పులపై శ్వేతపత్రం విడుదల చేయాలి

కాచిగూడ : ఆర్థిక పరిస్థితి సంక్షోభంలో ఉందని, ప్రభుత్వం తీసుకువచ్చిన అప్పులపై సీఎం రేవంత్‌రెడ్డి శ్వేత పత్రం విడుదల చేసి నిజాయితీని నిరూపించుకోవాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం నింబోలిఅడ్డా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. రూ.4 వేల కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలని, స్కాలర్‌షిప్‌లను రూ.5 నుంచి రూ.20 వేలకు పెంచాలని, మూసీ సుందరీకరణ కాదు.. గురుకులాల సుందరీకరణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పి.కృష్ణ, ముత్యాల్‌రావు, ప్రశాంత్ నిమ్‌కర్, కిశోర్‌గౌడ్, సత్యపాల్‌సింగ్, భాస్కర్,ప్రదీప్‌గౌడ్, పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి పాటుపడ్తాం

రిసాలా అబ్దుల్లాలో పాదయాత్ర చేసి స్థానికుల సమస్యలు తెలుసుకుంటున్న గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్

అబిడ్స్ : జాంబాగ్ డివిజన్ పరిధిలోని రిసాలా అబ్దుల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి పాటు పడ్తానని గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ నాయకులు ఎం. ఆనంద్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. వ్యాపారుల విజ్ఞప్తి మేరకు బుధవారం ఆయన రిసాలా అబ్దుల్లాలో వాటర్ వర్క్స్ మేనేజర్ కులశేఖర్, వాటర్ వర్క్స్ ఇన్‌స్పెక్టర్ సంతోష్, మున్సిపల్ అధికారులతో కలిసి పాదయాత్ర చేసి స్థానికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఆనంద్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ వ్యాపారులకు అండగా ఉంటుందని, తాను ఓటమి చెందినప్పటికీ స్థానికుల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రిసాలా అబ్దుల్లా వ్యాపారులు కిశోర్ రాజ్ పురోహిత్, గణేశ్ రామ్ దేవాసి, మనోజ్ కత్రి, జితేందర్ కత్రి, బాబులాల్ మాలి, దినేశ్ మాలి, భరత్ మాలి, ప్రకాశ్ కుమావత్, దీపక్ దేవాసి, పురుషోత్తం, దినేశ్ కుమావత్, బీఆర్ఎస్ నాయకులు విజయ్ ముదిరాజ్, నరేశ్ గౌడ్ పాల్గొన్నారు.

విద్యార్థినులకు సైకిళ్లు పంపిణీ

అబిడ్స్ : బాలికా సాధికారత కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మిడ్ టౌన్ నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలోని సరోజినీ నాయుడు వనితా మహా విద్యాలయ విద్యార్థినులకు సైకిళ్లను అందజేశారు. సైకిల్ రైడింగ్‌పై శిక్షణ ఇచ్చేందుకు ఉపయోగించవచ్చని రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మిడ్ టౌన్ ప్రెసిడెంట్ రోటేరియన్ అమర్‌దీప్‌సింగ్, సెక్రటరీ హాజీరా అదీబ్ తెలిపారు. రోటరీ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా పోలియో నిర్మూలన, సామాజిక కార్యక్రమాలకు సహకారం అందిస్తున్నామన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శోభన మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మిడ్‌టౌన్ సైకిళ్లు అందించేందుకు సహకారం అందించడంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్బారావు, మాల్తి, రినీష్ పాల్గొన్నారు.

బస్తీలను అభివృద్ధి చేస్తా..

కాచిగూడ : అన్నిబస్తీలను అభివృద్ధి చేస్తానని కాచిగూడ కార్పొరేటర్ ఉమారమేశ్‌యాదవ్ అన్నారు. మోతిమార్కెట్, సునర్‌గల్లీ ప్రాంతాల్లో బుధవారం పాదయాత్ర నిర్వహించి దోమల సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో కన్నె రమేశ్‌యాదవ్, వాసు, రాజేందర్, భీంరాజ్, సంతోష్, రవియాదవ్, లావణ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

నేటి నుంచి పీపుల్స్ ప్లాజాలో హార్టికల్చర్ మేళా

నిజాం కళాశాల బీఆర్ఎస్వీ నూతన కమిటీ ఎన్నిక

సుల్తాన్‌బజార్ : నిజాం కళాశాలకు చెందిన బీఆర్ఎస్వీ విభాగం నూతన కమిటీని బీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ పర్యవేక్షణలో బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శెనగారపు రాకేశ్, ఉపాధ్యక్షులుగా రోమిత్, అజయ్, తరుణ్, కిశోర్, శివ, ఇన్‌చార్జిలుగా యశ్వంత్, పంశీ, ప్రధాన కార్యదర్శులుగా క్రాంతి, అనీల్, కార్యదర్శిగా తరుణ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఓయూ బీఆర్ఎస్వీ నాయకులు, నిజాం కళాశాల బీఆర్ఎస్వీ మాజీ అధ్యక్షుడు నాగేందర్ కోదాటి, బాలెంల అవినాశ్, సునీల్ వర్మ పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

కార్డన్ అండ్ సెర్చ్‌లో పాల్గొన్న గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, లంగర్‌హౌస్, గోల్కొండ ఇన్‌స్పెక్టర్లు రఘుకుమార్, సైదులు

మెహిదీపట్నం : శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తున్నామని దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ చంద్రమోహన్ అన్నారు. బుధవారం డీసీపీ చంద్రమోహన్ ఆదేశాలతో లంగర్‌హౌస్ అంబేద్కర్ నగర్‌లో గోల్కొండ పోలీస్ డివిజన్ ఏసీపీ సయ్యద్ ఫయాజ్ ఆధ్వర్యంలో లంగర్‌హౌస్, గోల్కొండ ఇన్‌స్పెక్టర్లు రఘుకుమార్, సైదులు తమ బృందాలతో కార్డన్ అండ్ సెర్చ్‌ను నిర్వహించారు. నంబర్ ప్లేట్లు సరిగా లేని 30 ద్విచక్రవాహనాలు, రెండుకార్లను స్వాధీనం చేసుకున్నారు. మద్యం అమ్ముతున్న ఇంటిపై దాడి చేసిన బాటిళ్లు స్వాధీనం చేసుకున్నారు. గురువారం లంగర్‌హౌస్ బాపూఘాట్‌లో సీఎం పర్యటన నేపథ్యంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించామని ఏసీపీ తెలిపారు.

అవకతవకలపై చర్యలు తీసుకోండి

అంబర్‌పేట, జనవరి 29 : బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని గురువాయార్ శ్రీకృష్ణ మందిర్ (అయ్యప్ప టెంపుల్)లో జరుగుతున్న అవకతవకలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అయ్యప్ప గురుస్వాములు బుధవారం తహసీల్దార్ వీరాబాయికి వినతిపత్రం సమర్పించారు. మందిర్‌కు ఆనుకొని ఉన్న స్థలం పార్కుదని, దీనిపై విచారణ చేయాలన్నారు. టెంపుల్‌లో భక్తులకు సౌకర్యాలు కల్పించడం లేదని చెప్పారు. కార్యక్రమంలో గురుస్వాములు శేఖర్‌రెడ్డి, ఎం.చంద్రమౌళి, ఎం.సతీశ్‌ముదిరాజ్, ఆవుల రాములు, టి.వెంకటేశ్, బొట్టు శ్రీను, తిరుపతి గుప్తా, అచ్చిని మహేశ్, బుజ్జి పాల్గొన్నారు.

అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడికి జైలు

కాచిగూడ, జనవరి 29 : బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన యువకుడికి మూడేండ్ల జైలు శిక్షను న్యాయమూర్తి టి.అనిత విధించారు. ఈ ఘటన కాచిగూడ పీఎస్ పరిధిలో చోటుచేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ కె.చంద్రకుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. 2022 జూన్‌లో మలక్‌పేటకు చెందిన జహంగీర్ కుమారుడు మహ్మద్ అబీద్‌ఖురేషి బర్కత్‌పురకు చెందిన 13 ఏండ్ల బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాలిక ఫిర్యాదు మేరకు కాచిగూడ పోలీసులు ఖురేషిని అదుపులోకి తీసుకుని పోక్సో కేసు నమోదు చేశారు. బుధవారం నాంపల్లిలోని 12వ ఏఎస్‌జే కోర్టులో అతడిని హాజరు పరచగా న్యాయమూర్తి టి.అనిత మూడేండ్ల జైలు శిక్షతో పాటు రూ.10 వేల జరిమాన విధించినట్లు ఎస్సై హెచ్.నరేశ్ తెలిపారు.

పేరుకు పోయిన వ్యర్థాల తొలగింపు

అంబర్‌పేట డివిజన్ లోని పలు ప్రాంతాల్లో వెలుగని వీధి దీపాలకు మరమ్మతులు నిర్వహించారు. బుధవారం దుర్గానగర్, ఆజాద్‌నగర్, ప్రేమ్‌నగర్ ప్రాంతాల్లో కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ పర్యటించి మరమ్మతులు చేయించడంతో పాటు కొత్తగా పలు ప్రాంతాల్లో దీపాలను ఏర్పాటు చేయించారు. రహదారులపై పేరుకు పోయిన వ్యర్థాలను పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించారు. కార్పొరేటర్ వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

- గోల్నాక

సన్మానం

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావడంతో బుధవారం నాంపల్లి నియోజకవర్గం బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సి.సంజయ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

- మెహిదీపట్నం

ప్రజాసంక్షేమం కోసం కృషి చేస్తున్నామని కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్ అన్నారు. బుధవారం లంగర్‌హౌస్ డివిజన్ హాశంనగర్ బస్తీ వాసులు ఎమ్మెల్యే, జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుడు, నానల్‌నగర్ కార్పొరేటర్ నసీరుద్దీన్, ఎంఐఎం కార్పొరేటర్ ప్రతినిధి వజీఉజ్జమాసిద్ధిఖీను సన్మానించారు. బస్తీల్లోరోడ్ల నిర్మాణం పూర్తి కావడంతో ఎమ్మెల్యేను సన్మానించారు.

- మెహిదీపట్నం

పీడీఎస్‌యూ రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్

ప్రధాన కార్యదర్శి నాగరాజు

అంబర్‌పేట, జనవరి 29 : ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) తెలంగాణ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గతంలో ఉన్న రెండు పీడీఎస్‌యూలు ఏకమై ఒకటి కాగా.. 45 మందితో నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా ఎస్.వి.శ్రీకాంత్(సిద్దిపేట), రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా పొడపంగి నాగరాజు (హైదరాబాద్)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2013లో విడిపోయి రెండు తెలుగు రాష్ట్రాల్లో వేర్వేరు విప్లవ ప్రవంతులుగా విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తున్న రాష్ట్ర కార్యవర్గాలు ఒక్కటయ్యాయని తెలిపారు.

స్టాల్‌ల కేటాయింపు వివరాలపై సీనియర్ సభ్యుడి లేఖ

అబిడ్స్, జనవరి 29 : నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో కొనసాగుతున్న అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో స్టాల్‌ల కేటాయింపు, ప్రైమ్‌స్టాల్‌ల ధరల నిర్ణయం, నిర్ణయించిన ధరలకు మేనేజ్‌మెంట్ కమిటీ ఆమోదం ఉందా, ప్రైమ్ పేరుతో కేటాయించిన స్టాల్‌లు ఎన్ని, ఆయా స్టాల్‌ల నుంచి వసూలైన రుసుము వివరాలను తెలియజేయాలంటూ ఎగ్జిబిషన్ సొసైటీ సీనియర్ సభ్యుడు ఒకరు సొసైటీ కార్యదర్శికి లిఖిత పూర్వకంగా కోరినట్లు తెలిసింది. 83 ఏండ్ల చరిత్ర కలిగిన నుమాయిష్‌లో ప్రైమ్ పేరుతో స్టాల్‌ల కేటాయింపులో సొసైటీకి చెందిన ఓ పదాధికారి అత్యుత్సాహం సంస్థ ప్రతిష్టను దెబ్బతీసేలా ఉందని లేఖలో పేర్కొనడం గమనార్హం. ప్రైమ్ స్టాల్‌లకు ఎంత ధర నిర్ణయిస్తున్నారు, ఏఏ స్టాల్‌లకు ప్రైమ్ ట్యాగ్ పెడుతున్నారు. ఇతరత్రా స్టాల్‌ల కేటాయింపు నిర్ణయం మేనేజింగ్ కమిటీ సభ్యుల ప్రమేయం లేకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటుండడంపై అసంతృప్తి వ్యక్తం చేశారని, మేనేజింగ్ కమిటీని సంప్రదించకుండా ఆ పదాధికారి తనకు ఇష్టం వచ్చిన రీతిలో పెంచివేయడంతో ర్వాహకులు డబ్బులను చెల్లించారా అని ఆయన తన లేఖలో ప్రశ్నించినట్లు తెలిసింది. తమ పూర్వీకులు ఎగ్జిబిషన్ సొసైటీని స్థాపించి నిర్వహిస్తుండగా సొసైటీ ప్రతిష్టను దెబ్బతీసేలా వ్యవహరించడం తగదని తన లేఖలో పేర్కొన్నట్లు సమాచారం. గతేడాది సైతం ప్రైమ్ పేరుతో కేటాయించిన స్టాల్‌లకు సంబంధించి పూర్తి రుసుము వసూలయ్యిందా ఈ సారి ఎంత మందికి కేటాయించారో వివరాలను తెలియజేయాల్సిందిగా కోరుతూ సీనియర్ సభ్యుడు సొసైటీ కార్యదర్శికి ఇచ్చిన లేఖ సొసైటీ సభ్యులలో చర్చనీయాంశంగా మారినట్లు తెలుస్తోంది.

ధాన్యం పేరుతో దండుకుంటున్న వారిని సస్పెండ్ చేయాలి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్

రవీంద్రభారతి, జనవరి 29 : వనపర్తి జిల్లాలో ధాన్యం పేరుతో కోట్లు దండుకుంటున్న డీఎస్ఓ కాశీ విశ్వనాథ్ అవినీతి అక్రమాలపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగంధర్‌గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాశీ విశ్వనాథ్ వనపర్తి డీఎస్ఓగా బాధ్యతలు చేపట్టిన నుంచి అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, జిల్లాలో 40 మిల్లులకు అర్హత ఉన్నా .. తప్పుడు సమాచారంతో పక్క జిల్లాలకు ధాన్యం కేటాయించి తన కార్యాలయంలో పనిచేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగి బంధువుల అకౌంట్‌లోకి డబ్బులు వేయించుకున్నారని ఆరోపించారు. పక్క జిల్లా మిల్లులకు కేటాయింపులు చేసినందుకు బస్తాకు రూ.5 దండుకుంటున్నారని, కొన్ని మిల్లుల నుంచి ఏకమొత్తంగా రూ.50 వేల నుంచి లక్ష వరకు లంచాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. పాత డీఎం ఇర్ఫాన్ మురియు డిప్యూటేషన్ మీద వెళ్లిన కాశీవిశ్వనాథ్ తోడు దొంగల్లా దోపిడీ చేసి పీవీ పేరుతో వసూళ్లకు పాల్పడి ఆపై వాటలేసుకున్నారని మండిపడ్డారు. విద్యుత్ కనెక్షన్ లేకున్నా కెపాసిటీకి మించి కొన్ని మిల్లులకు కేటాయింపులు చేశారని, డబ్బులు ఇచ్చిన వారికి సన్నధాన్యం, ఇవ్వనివారికి దొడ్డు రకాలు కేటాయింపులు చేశారని, వీటిపై సమగ్ర విచారణ జరుపాలని కోరారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఉపాధి కోసం మిల్లులు పెట్టుకున్న 40 మందితో పాటు వాటిలో పని చేసే కార్మికులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారుల అవినీతికి సంబంధించిన అన్ని ఆధారాలు తమ దగ్గర ఉన్నాయని, ఏ ఒక్కరిని పదిలిపెట్టే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు వి.వి.గౌడ్, సంపత్‌కుమార్, గాలిగల్ల సాయిబాబా. మహేందర్‌నాయుడు, బత్తుల జితేందర్‌గౌడ్, రమేశ్‌సాగర్, తిరుపతయ్య గౌడ్, దేవర శివ, గౌతమ్ శంకర్, మేఘనాథ్‌గౌడ్ పాల్గొన్నారు.

లక్ష డప్పులు వేల గొంతుల సభను జయప్రదం చేయాలి

జియాగూడ, జనవరి 29 : ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేయి గొంతుల సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు కుమ్మరి సత్యనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం ఇమామ్‌పురా నవభారత్ సంఘం కమ్యూనిటీ హాల్ అధ్యక్షుడు మధిర సత్యనారాయణ ఆధ్వర్యంలో కార్వాన్ ఎమ్మార్పీఎస్ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. మంద కృష్ణ పోరాటంతోనే ఎస్సీ వర్గీకరణ చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని, సీఎం రేవంత్‌రెడ్డి వెనుకంజ వేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు వీఎస్ రాజు, చంద్రమోహన్, సి.బాబు, లక్ష్మీనారాయణ, నవీన్, దేవరాజ్ పాల్గొన్నారు.

ఆకట్టుకున్న వేషధారణ

రవీంద్రభారతి : తెలంగాణ ప్రభుత్వం, భాషా సాంస్కృతిక శాఖ, పంచమవేద నాట్య నిలయం ఆధ్వర్యంలో బుధవారం రవీంద్రభారతిలోని మెయిన్‌హాల్‌లో రామలాల నామరూప వేషధారణ నిర్వహించారు. వక్తలుగా సాంస్కృతిక శాఖ సంచాకులు మామిడి హరికృష్ణ, భారత్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షుడు కేవీ.రమణారావు, సరస్వతి ఉపాసకులు దైవజ్ఞశర్మ, పంచమ వేద నాట్య నిలయం వ్యవస్థాపకురాలు ఆర్. కనకదుర్గ విచ్చేశారు. నాట్య నిలయ వ్యవస్థాపకురాలు కనకదుర్గ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నృత్యాలు నేర్పించి కళాకారులు తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. పంచమవేద నాట్య నిలయ శిష్యబృందంచే రామలాల నామరూప వేషధారణ ఆకట్టుకున్నది.

విద్యుత్ స్తంభాలను మార్చండి

అంబర్‌పేట : బాగ్‌అంబర్‌పేట డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలను మార్చాలని కార్పొరేటర్ బి.పద్మావెంకటరెడ్డి ట్రాన్స్‌కో అధికారులకు చెప్పారు. ఏఈ నాగరాజుతో కలిసి పర్యటించి ప్రమాదకరంగా మారిన స్తంభాలను మాపించారు. స్పందించిన ఏఈ చర్యలు తీసుకుంటామన్నారు. బీఆర్ఎస్ నాయకులు మిర్యాల శ్రీనివాస్, జె.బాల్‌రాజు, గోవింద్ అర్జున్, శ్రీనివాస్, ఆర్బీఐ రమేశ్, ప్రదీప్ పాల్గొన్నారు.

గోల్నాక డివిజన్ లో కార్పొరేటర్ దూసరి లావణ్యగౌడ్ సూచనల మేరకు వెలుగని వీధి దీపాలకు మరమ్మతులు నిర్వహించడంతో పాటు కొత్తగా 30 వీధి దీపాలను ఏర్పాటు చేశారు. పనులను బీఆర్ఎస్ నాయకుడు దూసరి శ్రీనివాస్‌గౌడ్ పరిశీలించారు.

- గోల్నాక

చార్మినార్ : వీధి దీపాల సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని జీహెచ్ఎంసీ చాంద్రాయణగుట్ట సర్కిల్ ఎల్బక్టికల్ డీఈఈ సత్యనారాయణ తెలిపారు. భార్కస్ డివిజన్‌లోని అహ్మద్ నగర్‌లో కొనసాగుతున్న నూతన వీధిదీపాల ఏర్పాటు, మరమ్మతు పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. సర్కిల్ పరిధిలో కొత్తగా 950 ఎల్ఈడీలు మంజూరైట్లు ఆయన తెలిపారు. భార్కస్ డివిజన్‌లో కొత్తగా 150 దీపాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. జీహెచ్ఎంసీ క్వాలిటీ విభాగం ఈఈ మమత, డీఈ సురేశ్ పాల్గొన్నారు.

అంబర్‌పేట : ఫిబ్రవరి 5న సూర్యాపేటలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్యల తెలంగాణ రాష్ట్ర విలీన సభ నిర్వహిస్తున్నామని అరుణోదయ హైదరాబాద్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొండల్, కోలా స్